# Sewing Machines donated by Sabitha Indra Reddy



**Pahadi Sharif; Media Express;** RKSC commenced livelihood means for Women at Pahadish arif under the able guidance and leadership of New CP Rachakonda DS Chauhan IPS and Mahesh Bhagwat IPS, has marched towards its first batch of successful Women who are self-reliant.

Minister Sabitha Indra Reddy was the chief Guest for the fun ction. She was overwhelmed to meet the successful women who could make it to the finish line by completing their course and being capable of making their earnings. She congratul ated all the women who have achieved their first step tow ards success and urged them to continue the spirit and enco urage others as well to come forward and reiterated that she will extend her complete supp ort towards a progressive soci ety specific to women.

Minist er assured creating e mploym ent opportunities to the trained underprivileged women. The Minister provided all 36 women with tailoring machines who have completed the training.

Trained fraternity expressed their gratitude and thanked the Minister & Rachakonda Securi ty Council for equipping them with the skills and instilling confidence in them for earning their livelihood.

DS Chauhan IPS, Commissi oner of Police and Chairman RKSC expressed his delight to see the progress made by the Women and ensured to contin ue to work on many more initia tives to enable earning capabi lities and be self-dependent. He also made it explicit that he would work towards more approachability and enhance the visibility of vigilance to arrest the social vices arising due to the lack of livelihood means. He has assured that under the visionary leadership of our Gov't we will work hard towards empowering the underprivileged women above and beyond.

Smt. Shaik Saleema IPS, DCP She Teams, addressed the gath ering saying it was an exciting moment for her.

After a long struggle of close to 12 months starting from survey to execut ion was an unforgettable expe rience. She recollected the mo ments of hesitation the women had to come out of their homes and finally they gathered cour age and could make it this su ccess.

Satish Vadlamani Gene ral Secretary RKSC and Gaga ndeep Kohli Treasurer RKSC appreciated the gesture of the Minister for encouraging and broadening employment aven ues for underprivileged wome n. Rachakonda CP and Ministe r Sabitha Indra Reddy felicita ted DCP LB Nagar Sunpreeth Singh IPS and DCP She Teams, Saleema IPS., and commended their services for Rachakonda Police Commissionerate.

DCP LB Nagar Sunpreet Singh IPS, DCP SHE Team Shaik Sale ema IPS, ACP Vanasthalipuram K Purushotham Reddy, Latha Ramasubramanyam, Jt Secreta ry – RKSC Women's forum, SH E Teams admin Karunakar, N Vasantha Jalpally municipal commissioner, Abdullah saadi Chairman Jalpally, Municipal ity. Farhana Raj Vice Chairman, Jalpally, Municipality , RKSC Margadarshak Nikhath, Savith ri M Chief Coordinator RKSC, other officers of Rachakonda Police Commissionerate were present at the occasion.

# కుట్టు మిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

## మంత్రి సబితా ఇంద్రారెడ్డి





నవతెలంగాణ-బడంగ్ పేట్

ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా నిర్వహిస్తున్న కుట్టు మిషన్ శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్‌లోని పహాడిషరీఫ్ పోలీస్‌స్టేషన్‌లో రాచకొండ పోలీస్ కమిషనరేట్ సీపీ. డీఎస్ చౌహాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత టైలరింగ్ శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లను మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలను పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటానికి కృషి చేస్తుందన్నారు. మహిళల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాచకొండ పోలీస్ కమిషనర్ డీ.ఎస్. చౌహాన్, డీసీపీ సన్ ప్రీత్ సింగ్, రాచకొండ డీసీపీ షీ టీం షేక్ సలీమా, వనస్థలిపురం ఏసీపీ పురుషోత్తంరెడ్డి, పహాడి షరీఫ్ సీఐ కిరణ్ కుమార్, జల్‌పల్లి మున్సిపాలిటీ చైర్మన్ అబ్దుల్లా సాది, మున్సిపాలిటీ రిప్రజెంటేటివ్ వైస్ చైర్మన్ యూసుఫ్ పటేల్, కో ఆప్షన్ సభ్యులు సూరెడ్డి కష్టారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల జనార్దన్, మున్సిపల్ కమిషనర్ వసంత, కౌన్సిలర్లు శంషోద్దీన్, దస్తగిర్, పుష్పమ్మ కొండల్ యాదవ్, లక్ష్మీనారాయణ, పల్లపు శంకర్, మజార్ అలీ, అనుబంధ సంఘాలు, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సర్టిఫికెట్లు అందజేస్తున్న విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

# మహిళలు స్వశక్తితో ఎదిగి వృద్ధిలోకి రావాలి

## విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**బాలాపూర్, జనవరి 27 (ప్రభ న్యూస్) :** మహిళలు స్వశక్తితో ఎదిగినప్పుడే అన్నిరంగాల్లో రాణించగలరని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం జల్‌పల్లి మున్సిపాలిటీ పహాడీ షరీఫ్ పోలీస్‌స్టేషన్ లో రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత టైలరింగ్ ట్రైనింగ్ సెంటర్లో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రాచకొండ సీపీ డీఎస్.చౌహాన్, ఎల్బీనగర్ డీసీపీ సన్‌ప్రీత్ సింగ్, రాచకొండ షీ టీమ్ డీసీపీ షేక్ సలీమా, వనస్థలిపురం ఏసీపీ పురుషోత్తంరెడ్డి, పహాడిషరీఫ్ సీఐ కిరణ్ కుమార్‌లతో కలిసి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వం చేయూతనందిస్తుందని, ప్రైవేట్ సంస్థలు కూడా మహిళలకు ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. మహిళలు వృత్తుల్లో నైపుణ్యం సాధించడం ద్వారానే స్వశక్తితో ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. దాదాపు 36మంది మహిళలకు టైలరింగ్ నేర్పించడం జరిగిందని నిర్వాహకులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు వెంకటయ్య, మధు, జల్‌పల్లి మున్సిపాలిటీ చైర్మన్ అబ్దుల్లా సాది, సూరెడ్డి కృష్ణారెడ్డి, జల్‌పల్లి మున్సిపాలిటీ రిప్రజెంటేటివ్ వైస్‌చైర్మన్ యూసుఫ్ పటేల్, వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల జనార్ధన్, కమిషనర్ వసంత, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచులకు సీఎం అండ: మంత్రి



మహిళకు కుట్టుమిషన్ అందిస్తున్న సబితారెడ్డి, కమిషనర్ చౌహాన్, డీసీపీ సలీమ

పహాడీషరీఫ్: మహిళల భద్రతకు సీఎం నెలకొల్పిన షీ టీమ్ వ్యవస్థ విజయవంతంగా కొనసాగుతోందని మంత్రి సబితా రెడ్డి ప్రశంసించారు. రాచకొండ షీటీమ్ పోలీసుల ఆధ్వర్యంలో రెండునెలల క్రితం పహాడీషరీఫ్ ఠాణా ఆవరణలో నిర్వహించిన కుట్టు శిక్షణ పూర్తయిన సందర్భంగా శుక్రవారం ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న 96మంది మందికి ఉచితంగా కుట్టుమిషన్లు అందజేశారు. నియోజకవర్గంలోని అర్హులైన మరో 2వేల మంది మహిళలకు వీటిని అందిస్తామన్నారు. రాచకొండ కమిషనర్ డి.ఎస్ చౌహాన్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మహిళలకు ప్రత్యేక స్థానం కల్పిస్తున్నారన్నారు. ఎల్బీనగర్ డీసీపీ సన్‌ప్రీత్‌సింగ్, రాచకొండ షీటీమ్ డీసీపీ సలీమ, వనస్థలిపురం ఏసీపీ పురుషోత్తంరెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం భారాసా ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి జనార్దన్, పహాడీషరీఫ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్, జల్‌పల్లి పురపాలిక చైర్మన్ అబ్దుల్లా సాదీ, కమిషనర్ వసంత, కోఆప్షన్ సభ్యుడు సూరెడ్డి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## మన ఊరు - మన బడిపై సమీక్ష

ఆదిభట్ల: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'మన ఊరు - మన బడి'లో తొలి విడతగా ఎంపిక చేసిన పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పనులను వేగంగా పూర్తి చేయాలని మంత్రి సబితారెడ్డి సూచించారు. కలెక్టర్లు, విద్యాధికారులతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ అమోయ్‌కుమార్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ప్రభాకర్, జిల్లా విద్యాధికారి సుశీందర్‌రావు పాల్గొన్నారు.

## మర్యాదతో బాధితులకు ఉపశమనం

పహాడీషరీఫ్: న్యాయం కోసం వేదనతో ఠాణాకు వచ్చే బాధితులకు మర్యాదతో ఉపశమనం కలిగించాలని రాచకొండ కమిషనర్ చౌహాన్ సూచించారు. శుక్రవారం బాలాపూర్, పహాడీషరీఫ్ ఠాణాల్లో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఫిర్యాదుదారులతో సిబ్బంది ప్రవర్తిస్తున్న తీరును గుర్తించారు. రౌడీషీటర్లు మధ్యవర్తులుగా వస్తే సహించేది లేదన్నారు. ప్రతీ ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఇన్‌స్పెక్టర్లు భాస్కర్, కిరణ్‌కుమార్, ఎస్సైలు మధు, సైదులు పాల్గొన్నారు.

# మహిళలు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**పహాడిషరీఫ్ జనవరి 27(ఆంధ్రజ్యోతి):** రాచకొండ పోలీసులు ఇచ్చిన కుట్టు శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకొని కుటుంబ పోషణలో భాగస్వాములు కావాలని మంత్రి పి. సబితాఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం పహాడి షరీఫ్ పోలీసుస్టేషన్ ఆవరణలో షీ ఎరా (ఎంపవరింగ్ రూరల్ అస్పిరంట్స్), రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్, రాచకొండ పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి చేసుకున్న 36 మంది మహిళలకు సర్టిఫికెట్‌లు, కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళల రక్షణ కోసం షీ టీమ్‌లను ఏర్పాటు చేసి మహిళకు రక్షణ కల్పించారని, ఇతర రాష్ట్రాలు కూడా షీ టీమ్‌ల పనితీరు పరిశీలించి తెలంగాణ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నారని అన్నారు. షి టీమ్ డీసీపీ సలీమా సిఫారసుతో ఇక్కడ కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. శిక్షణ కేంద్రం ప్రారంభం రోజూ మూడు వందల మంది మహిళలు ముందుకు వచ్చారని, శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల యూనిఫామ్ కుట్టే ఆర్డర్ ఇప్పించడంతో పాటు అలీఫ్ సంస్థ ద్వారా కూడా వీరికి నెలకు పది వేలు సంపాదించేలా చేస్తామన్నారు. పహాడిషరీఫ్‌లోని పోలీస్ క్వార్టర్స్ భూమి ఒక ఎకరం ఇస్తే తుక్కుగూడలో డీసీపీ కార్యాలయం నిర్మాణానికి మూడు ఎకరాలు కేటాయిస్తామన్నారు. రాచకొండ కమిషనర్ దేవేందర్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ తెలంగాణలో ఫ్రెండ్లీ పోలీసింగ్ వల్ల ఎనిమిది సంవత్సరాలలో భారీగా బడా కంపెనీలు పెట్టు బడి పెట్టడంలో యువత ఇక్కడే ఉపాధి పొందుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎల్‌బీనగర్ డీసీపీ సన్‌ప్రీత్ సింగ్ రాచకొండ షీ టీం డీసీపీ షేక్ సలీమా, వనస్థలిపురం ఏసీపీ పురుషోత్తం రెడ్డి, పహాడిషరీఫ్ సీఐ కిరణ్‌కుమార్, బాలాపూర్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్, మీర్‌పేట్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి, జల్‌పల్లి మున్సిపాలిటీ చైర్మన్ అబ్దుల్లా సాది, కమిషనర్ వసంత, జల్‌పల్లి మాజీ సర్పంచ్ రంగారెడ్డి జిల్లా సర్పంచ్ సూరెడ్డి కృష్ణారెడ్డి, జల్‌పల్లి మున్సిపాలిటీ రిప్రజెంటేటివ్ వైస్ చైర్మన్ యూసుఫ్ పటేల్, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల జనార్దన్, కౌన్సిలర్లు శంశుద్దీన్, దస్తగిర్, నయీమ్, అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు, కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న మంత్రి సబితారెడ్డి, రాచకొండ పోలీస్ కమిషనర్ దేవేందర్ సింగ్ చౌహాన్